# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 170 గుంటూరు, ఆదివారం  01- 03 - 2026  పేజిలు : 4  వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## క్రైమ్ కౌంటర్ పత్రిక వారి ఆహ్వానం....

3-3-2026 అనగా హోలీ పండుగ రోజున.. సత్తెనపల్లి పల్నాడు జిల్లా.. సత్తెనపల్లిలో క్రైమ్ కౌంటర్ దినపత్రిక కార్యాలయము దగ్గర .చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది... ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా సంబంధించిన . ప్రముఖులు వచ్చుచున్నారు కనుక. క్రైమ్ కౌంటర్ పత్రిక విలేకరులు మరియు అభిమానులు. మిత్రులు. శ్రేయోభిలాషులు. అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా.. మనవి.

మీ..... ఎడిటర్..

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుళ్ల ఘటన..
# కేంద్రప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా..

**కాకినాడ జిల్లా, ఫిబ్రవరి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో ఇవాళ (శనివారం) భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 23కి చేరింది. ఈ ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్)లో ట్వీట్ పెట్టారు.

ఈ ఘటన చాలా బాధాకరం: ప్రధాని మోదీ

'కాకినాడ జిల్లాలోని కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో




మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్‌గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందజేస్తున్నాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



## ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి
# అమీర్ నాసిర్జాదే మృతి

**టెహ్రాన్, ఫిబ్రవరి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే దీనిపై ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అమీర్ నాసిర్జాదే 2024 ఆగస్టు నుంచి ఇరాన్ రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇరానియన్ సాయుధ దళాల డిప్యూటీ ఆఫ్ స్టాఫ్‌గా, ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా సేవలందించారు. ఇదే దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమామండర్ మహమ్మద్ పాక్పైర్ కూడా మరణించినట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఇరాన్ మాత్రం ఇంకా స్పందించాల్సి ఉంది. ఇరాన్ నాయకులే లక్ష్యంగా ఇజ్రాయెల్–అమెరికా టెహ్రాన్‌పై దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మొత్తం 30 ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ నివాసాన్ని టార్గెట్ చేసుకుని ఇజ్రాయెల్ దళాలు దాడులకు దిగాయి. అయితే ఖమేనీ అంతకు ముందే సురక్షితంగా తప్పించుకున్నట్టు సమాచారం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ లక్ష్యంగానే ఈ దాడులు జరిగినట్టు కథనాలు వెలువడుతున్నాయి.

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుళ్ల ఘటన...
# రూ.2 లక్షలు పరిహారం





**కాకినాడ జిల్లా, ఫిబ్రవరి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా..**

పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు.

**గాయపడిన వారికి పూర్తి వైద్య సహాయం..**

ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**నిర్లక్ష్యం చేసిన అధికారుల సస్పెన్షన్..**

ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.

**బాణసంచా వ్యాపారుల ఆస్తుల జప్తు..**

ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

2లో

## కాకినాడ జిల్లా బాణాసంచా పేలుళ్ల కారణాలపై విచారణ చేస్తున్నాం: పవన్ కల్యాణ్

**కాకినాడ జిల్లా, ఫిబ్రవరి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 18 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి



భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కాకినాడ పేలుడు ఘటనపై మంత్రుల స్పందన

**అమరావతి, ఫిబ్రవరి 28:** కాకినాడలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారికి నివాళులర్పించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు మృత్యువాతపడటం మాటలకందని విషాదమన్నారు. మృతులకు నివాళులర్పించారు మంత్రి. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు.






కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనా స్థలానికి వైద్యులను పంపించి తక్షణ వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు.

## కాకినాడ జిల్లా బాణాసంచా పేలుళ్ల ఘటన..

భవిష్యత్తులో ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక పాలసీ..
గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.
బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ..
ఈ ఘటనపై ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

## ప్రతి మహిళ స్వాతంత్ర జీవనోపాధి కలిగి ఉండాలి - జాయింట్ కలెక్టర్.



క్రైం కౌంటర్ : నరసరావుపేట టౌన్ – దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు మరియు దళిత గిరిజన మహిళలకు జీవనోపాదులు మెరుగు పరచడం కోసం శనివారం పది మందికి వివిధ రకాల యూనిట్లను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ సంజనా సింహా మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్ళమీద నిలబడి బ్రతికినప్పుడు వారు ఆర్థికంగా స్వతంత్రులై స్వేచ్ఛగా బ్రతకటానికి అవకాశం ఉంటుందని, వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు సంక్షేమం, అభివృద్ధి కోసం డి బి ఆర్ సి సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలుపుతూ భవిష్యత్తులో మీరు అవసరాలు ఉన్న ప్రజలకు ఇంకా మంచి పనులు చేస్తారని కోరుతున్నాను అని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ డి బి ఆర్ సి సంస్థ మెప్మా డిపార్ట్మెంట్ ఎం ఓ యు, ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి, నమస్తే స్కీమ్ వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు ప్రొఫైలింగ్ చేసిన వారిని వ్యాలిడేషన్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పని చేస్తోందని, అదే విధంగా డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సులు నిర్వహించటం మరియు మార్చి 2 వ తేదీ నుండి మార్చి 8 వ తేదీ వరకు మహిళా హక్కుల ప్రచారోద్యమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంచార్జ రెవెన్యూ అధికారి బి.నారాయణముని, ఎ ఓ కె. శ్రీనివాసరావు, డి బి ఆర్ సి సంస్థ ప్రతినిధులు సాంబయ్య ,గడ్డిపర్తి కోటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థలీగల్ సెల్ - చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ నంద్యాల జిల్లా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన న్యాయవాది కె.వి నాగేశ్వర్ రెడ్డి




క్రైమ్ కౌంటర్ న్యూస్ : కర్నూలు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ×ు=ఖీ సంస్థ లీగల్ సెల్ ు చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ నంద్యాల జిల్లా చైర్మన్ బనగానపల్లె నియోజకవర్గం గుండ్ల సింగవరం గ్రామానికి చెందిన న్యాయవాది కె.వి నాగేశ్వర్ రెడ్డి గారు ఎంపికైనట్లు ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు హెచ్ఆర్ఎఫ్ కార్యాలయం గాంధీ మార్కెట్ మెయిన్రోడ్ రోడ్డు న్యూఢిల్లీ నుండి ఉత్తర్వులు జారీ చేశారని ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె.కంబగిరి స్వామి గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థలో లీగల్ సెల్ ు చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ విభాగంలో నూతనంగా నియమితులై కర్నూలు లోని ఐ హెచ్ఆర్ఎఫ్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన కాటసాని నాగేశ్వర్ రెడ్డి గారు నిరుపేద ప్రజలకు రాజ్యాంగంలోని హక్కులను అవగాహన కల్పిస్తూ న్యాయ సలహాలు సూచనలు పేదలకు నిస్సాయులకు ఆంధ్ర రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందరికీ న్యాయం చేసేలా విధులు నిర్వహిస్తారని తెలిపారు



సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి రూరల్ మండలం కట్టమూరు గ్రామం నందు. శ్రీ అభయాంజనేయ స్వామివారి నూతన శిలా బింబ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో



పాల్గొన్న.శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు - డి ఎస్పీ.




క్రైం కౌంటర్– నరసరావుపేట టౌన్– శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన మరియు నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా విస్తృత కార్డెన్ ు సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నట్లు నరసరావుపేట డిఎస్పీ యం. హనుమంతరావు తెలిపారు.పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు శనివారం పట్టణం లోని స్థానిక
క్రిస్టియన్ పాలెం నందు నరసరావుపేట ఇంచార్జ్ డి ఎస్పీ. యం.హనుమంతరావు ఆధ్వర్యంలో పల్నాడు పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు,సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పించడమే కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం అన్నారు.
ఈ కార్యక్రమం నందు పోలీసు అధికారులను మరియు సిబ్బందిని ఆరు బృందాలుగా విభజించి రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా, ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీ లలో క్రిస్టియన్ పాలెం నందు సరైన పత్రాలు లేని ముప్పై ఒక ద్విచక్ర వాహనాలు, రెండు
ఆటోలు, ఒక కత్తి,–ఒక గొడ్డలి స్వాధీనం చేసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ క్రిస్టియన్ పాలెం ఏరియా లోని ప్రజలతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.
హెల్మెట్ వాడకం గురించి అవగాహన కల్పిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని డిఎస్పీ. హనుమంతరావు సూచించారు.
రాబోయే స్థానిక ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు తెలిపారు.పట్టణం లోని అన్ని ప్రాంతాలలో గంజాయి వినియోగం పెరుగుతోందని, కొంత మంది యువకులు మత్తు సేవించి విచ్చలవిడిగా తిరుగుతున్నారనే సమాచారం నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రౌడీషీటర్లు,ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
పాత కేసుల నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.
అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, ఏరియాలో ఏ చిన్న సమస్య ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, గొడవలు సృష్టించే వారి మీద జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో డిఎస్పీ వెంట నరసరావుపేట ఒకటవ పట్టణ సి ఐ. ఎస్.కె. టి.ఫిరోజ్ , వినుకొండ సర్కిల్ సి ఐ.బ్రహ్మయ్య , వినుకొండ టౌన్ సిఐ. బి.ప్రభాకర్ , చిలకలూరిపేట పట్టణ సిఐ. బి.ప్రభాకర్, ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి హై స్కూల్ లో ఘనంగా జరిగిన మండల్ లెవల్ సైన్స్ ఎగ్జిబిషన్.!!



పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండల కేంద్రంలో శ్రీ సరస్వతి హై స్కూల్ నందు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైద్యాధికారి పుష్పలత గారు,మారుతి గారు,మండల విద్యాధికారులు రాముడు,గురు ప్రసాద్ గారు హాజరయ్యారు. మండలంలోని పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సైన్స్ ప్రాజెక్టులను ఆవిష్కరించారు.



పర్యావరణ పరిరక్షణ,శాస్త్రీయ ఆవిష్కరణలు,నీటి సంరక్షణ వంటి విభిన్న అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి.అధికారులు ప్రతి ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. ఇలాంటి ఎగ్జిబిషన్ల ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణలో చూపిస్తూ సైన్స్ పై ఆసక్తిని మరింత పెంచుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి,సుధాకర్ బాబు,శంకర్ రెడ్డి, కృష్ణ,వినయ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## గ్రామ సమస్యలపై 100 గ్రామాలు 100 రోజులు కార్యక్రమం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు




క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు మండలం విప్పర్లలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటనలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు
కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నా ఎమ్మెల్యే.
ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పుష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.
అధికారులు సమన్వయంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఎమ్మెల్యే
గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్న ఎమ్మెల్యే. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే.


# 75 తాళ్లూరు పీఎం శ్రీ హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రామన్ ఎఫెక్టును కనుగొని ధృవపరిచిన సందర్భాన్ని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించి,సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సృజనాత్మకతో,నూతన ఆలోచనలతో భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలగా, పారిశ్రామిక వేత్తలగా తయారు కావాలని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకతో అనేక వినూత్న ప్రాజెక్టులను తయారు చేసారు. ఆ తర్వాత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ ని సందర్శించి ఆసక్తితో తిలకించారు.ఈ ఎగ్జిబిషన్ ను చూడటానికి వివిధ రంగాలలో స్థిరపడిన పాఠశాల పూర్వ విద్యార్థులు రావడం విశేషం. సైన్స్ వర్క్ షాప్ మరియు వివిధ ఎగ్జిబిట్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలను సైన్స్ ఉపాధ్యాయులుపర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, పీసి చైర్మన్ జీవి.హానుమంతరావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో శనివారం దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, గ్రామ సర్పంచ్ దొండపాడు చెన్నయ్య పాల్గొన్నారు.లింగా బ్రహ్మయ్యా మాట్లాడుతూ ప్రతి అర్హుడికి ఆలస్యం లేకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం పటిష్టంగా అమలు అయ్యేలా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సచివాలయ సిబ్బంది అమరయ్య,మాచర్ల ఇశ్రాయేలు,మాచర్ల దేవదానం,మాచర్ల ఆంధ్రయ్య,మాచర్ల లూకయ్య,మాచర్ల నిఖిల్,మాచర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి రాజధాని ల్యాండ్ పూలింగ్ గ్రామాలైన అమరావతి మండలంలోని మద్దూరు, ఎంద్రాయి, కర్లపూడి గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను వేగవంతం చేసేలా స్థానిక నాయకులు కృషి చేయాలన్న ఎమ్మెల్యే.రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసి తమ భూములు ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చేలా మాట్లాడాలని సూచించిన ఎమ్మెల్యే.ఎంత త్వరగా ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి అయితే అంత త్వరగా రాజధాని అభివృద్ధి చెంది రైతులు లబ్ధి పొందుతారన్న ఎమ్మెల్యే.రాష్ట్ర అభివృద్ధితో పాటి రైతు సంక్షేమమే లక్ష్యంగా ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందన్న ఎమ్మెల్యే.ముఖ్యమంత్రి గారి పై నమ్మకంతో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మిస్ ఇండియా చేతుల మీదగా శాంసన్ కు భారత్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** మిస్ ఇండియా 2025 అంబాసిడర్ బి అమూల్య ప్రియదర్శిని చేతుల మీదగా ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ , సత్తనపల్లి వారిచే శనివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం బాలోత్సవం భవన్ సెకండ్ ఫ్లోర్ నందు జరిగిన కార్యక్రమంలో తనకు అవార్డు ప్రధానం చేసినట్లు శిఖా శాంసన్ సాయంత్రం క్రోసూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. గత 36 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య రంగంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గూర్చి మరియు చేస్తున్న అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు గాను తనకు ఈ అవార్డు లభించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పరంధామయ్య, జాతీయస్థాయి ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శాంసన్ ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




**క్రైంకౌంటర్ కోటేశ్వరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం నరుకుళ్ళపాడు గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .లిస్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసుకుని, స్థానిక నాయకులతో కలిసి పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్ రూపంలో లభిస్తున్న ఈ ఆర్థిక సాయం వారి జీవితానికి మద్దతుగా నిలుస్తోందన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకే సారి పెన్షన్లను పెంచడంతో లబ్దిదారులు సంతోషంగా ఉన్నారన్నారన్న ఎమ్మెల్యే.సంక్షేమ పథకాల అమలు విషయంలో రాజకీయాలకు అవకాశం లేకుండా అర్హులకు ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, ఎండిఓ టీ. పార్వతి, నాయకులు అమర్, సజ్జ గిరిధర్, అలా వీరబాబు, వట్టకుంట నరేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్రోసూరు భారతీయ జనతా పార్టీ ఆఫీసులో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి ప్రశిక్షణ తరగతుల సన్నాహక సమావేశం



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండల అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా విజయ భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గోగినేని వెంకటరమణ, జిల్లా కార్యదర్శి గట్టా హేమకుమార్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు పులుగుజ్జు మహేష్ ,బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వంకాయలపాటి వంశీ, తదితరులు విచ్చేయడం జరిగింది, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 7 నుండి ఏప్రిల్ 14 వరకు జరుగు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి ప్రశిక్షణ తరగతులు ఎలా జరగాలి, వెన్యూ ఎక్కడ అనేదానిపై మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమానికి క్రోసూరు మండల జనరల్ సెక్రటరీ తుమ్మపూడి వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కంటూ సాయిరాం, సీనియర్ నాయకులు డాక్టర్ నరసరాజు, రౌతు వేణుబాబు, క్రోసూరు వేణుగోపాలరావు, శ్రీరాం రాజేశ్వరరావు, దాడి శివయ్య, అందుకూరు అనిల్, ఆవుల వెంకయ్య, గంగరాజు గోపి నాయక్, కుంభా శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్క ఆనంద్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** క్రొత్తపల్లి నరసింహా రావు పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు. క్రొత్తపల్లి నరసింహా రావు పంచాయితీ రాజ్ రూరల్ మరియు డెవలప్మెంట్ శాఖలో 39 సంవత్సరాలపాటు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, కొల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) విశిష్ట సేవలందించారు. ఆయన పదవీ విరమణ పొందిన సందర్భంగా సహోద్యోగులు, అధికారులు, గ్రామ ప్రజలు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ, ప్రజాసేవలో నరసింహా రావు చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, పారదర్శకత మరియు ప్రజలతో సాన్నిహిత్యం ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నప్రసన కార్యక్రమానికి హాజరైన ఆర్తిమల్ల రమేష్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండల ఎస్సీ సెల్ నాయకులు తాళ్లూరి వసంతరావు కుమారుడి అన్న ప్రసన కార్యక్రమానికి హాజరయ్యారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పెదకూరపాడు మండల అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్ ఈ సందర్భంగా చిన్నారికి దీవెనలు అందజేశారు కార్యక్రమంలో వసంతరావు భార్యాభర్తలు పాల్గొన్నారు

## తాడికొండ నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తాడికొండ మండలం లిదామరపల్లిలిఇంకా పలు గ్రామాలలో పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య





**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నవ్యాంధ్ర నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనల మేరకు పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు గల్లా బాబురావు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ స్టేట్ అంగనవాడి డ్వాక్రా జనరల్ సెక్రెటరీ గంగినేని లీలావతి నాయకులు పెదకూరపాడు, లింగంగుంట్ల ,పొడపాడు, ముసాపురం, పాటిబండ్ల, గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలతో కలసి పంపిణీ చేశారు

## భార్యభర్తల కాపురాన్ని చక్కదిద్దిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ బృందం






**క్రైమ్ కౌంటర్ న్యూస్: బేతంచర్ల మండలం తేది:-28.02.2026**ఈరోజు బేతంచెర్ల మండల కేంద్రం లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద మల్కాపురం చంద్రశేఖర్ మరియు సుమలతల భార్యాభర్తల చక్కదిద్దిన కాపురం వీళ్ళిద్దరికీ గత మూడు సం!!ల కిందట పెళ్లి అవ్వడం జరిగింది. అనుకోని కారణాల చేత గత ఒక నెలకిందట భార్యభర్తల మధ్య మాట మాట పెరిగి మనఃస్పర్ధలు రావడం జరిగింది. భార్య సొంత గూటికి వెళ్ళటం జరిగింది. సుమలత తల్లి దండ్రులు మూడు రోజుల కిందట వారి బిడ్డ కాపురం సమస్య ను గూర్చి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా మహిళ చైర్ పర్సన్ ఎ.సులక్షణ దేవి గారిని ఆశ్రయించడం జరిగింది. వారికీ వారి బిడ్డ సమస్య ను వివరంగా చెప్పడం జరిగింది. వారి భర్త ను పిలిచి వారిరిరువురికి భార్యభర్తల బంధం విలువలు గూర్చి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. తధనంతరం వారిద్దరినీ తల్లి దండ్రుల సమక్షంలో ఇద్దర్ని ఒక్కటిగా చేసి కాపురానికి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ బేతంచెర్ల మండల మహిళా ఛైర్పర్సన్ రేణుక దేవి, వాలంటీర్ నాగమణి,సుమలత పాల్గొన్నారు. సుమలత తల్లి దండ్రులు నాగమ్మ,మధులు సంతోషం వ్యక్తం చేసారు.

## కొల్లూరు గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సీసీ రోడ్డుప్రారంభం స్వచ్ఛ రథం ఆవిష్కరణ





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** కొల్లూరు మండలం, కొల్లూరు గ్రామం (గాంధీనగర్ ఎస్టి కాలనీ)లో ఈరోజు ప్రజా సందోహం మధ్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. పెన్షన్ పంపిణీని స్వయంగా పర్యవేక్షిస్తూ, పెన్షనర్ల అనుభవాలు మరియు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వయోవృద్ధులైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి జీవన పరిస్థితుల గురించి ఆరా తీశారు. లబ్ధిదారుల ఇంటి వద్దే నాయకులు స్వయంగా పెన్షన్ డబ్బులను అందజేసి ప్రభుత్వ సేవలను ప్రజల దరిదాపులకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కీలకమైన రూ. 12.00 లక్షల వ్యయంతో పూర్తి చేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే నక్క ప్రారంభించారు.

గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే, స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పారిశుధ్య పరిరక్షణకు ప్రతీకగా స్వచ్ఛ రథంను ప్రారంభించి, ప్రతి ఇంటి వద్ద శుభ్రత పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

"సంక్షేమం -- అభివృద్ధి -- పారిశుధ్యం" అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

పేదల సంక్షేమం విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బూత్ ఇంచార్జీలు మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా సేవకు మరింత బాధ్యత పెరిగింది

### విజయవాడలో జొన్నలగడ్డ విజయ్ కుమార్ కు ఘన సన్మానం.






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సమతా సేవా సమితి 15వ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల్లో వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని శుక్రవారం రాత్రి ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా సామాజిక, న్యాయ, రాజకీయ రంగాల్లో పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మాజీ పాత్రికేయుడు, న్యాయవాది, అలాగే లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ చేసిన సేవలను గుర్తిస్తూ సమితి నిర్వాహకులు చింతా వెంకటేశ్వర్లు, సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సన్మానం తన బాధ్యతలను మరింత పెంచిందని, ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాపాబత్తిన ప్రభుదాస్, మస్తాన్ రెడ్డి, అంబేడ్కర్, శివరామకృష్ణ, నెట్టెం మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.